www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (AP)

## SUMMATIVE ASSESSMENT – I

## TENTH CLASS SOCIAL STUDIES PAPER - I

### MODEL PAPER (TELUGU VERSION)

సమయం: 2 గం.45 ని. **PART A & B** గరిష్ట మార్కులు: 40

సూచన: ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 నిమిషాలు. జవాబులు (పార్టు A & B) రాయడానికి 2.30 గంటలు కేటాయించడమైంది.

సమయం: 2 గంటలు **PART – A** గరిష్ట మార్కులు: 30

### సెక్షన్ – I

సూచన: కింది నాలుగు ప్రశ్నలకు 1 – 2 వాక్యాల్లో సమాధానాలు రాయండి. $4 \times 1 = 4$

**1.** ప్రచ్ఛన్న నిరుద్యోగాన్ని ఎలా నివారించవచ్చు?

**2.** గోదావరి ఒక ద్వీపకల్ప నది. ఇది పడమర నుంచి తూర్పునకు ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఇలాంటి ద్వీపకల్ప నదుల లక్షణాలు రాయండి.

**3.** హిమాచల్‌ప్రదేశ్‌లో మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా మెరుగైన అక్షరాస్యతను సాధించడానికి రెండు సలహాలివ్వండి.

**4.** సేవారంగం ఇతర రంగాల కంటే భిన్నమైంది అంటారు. ఎందుకిలా అంటారో రెండు అంశాలు రాయండి.

### సెక్షన్ – II

సూచన: కింది అయిదు ప్రశ్నలకు సమాధానాలు రాయండి. $5 \times 2 = 10$

**5.** భూమి వేడెక్కడానికి మానవుడు ఏవిధంగా కారకుడు అవుతున్నాడో తెలపండి.

**6.** కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

a) 'శిశుమరణాల రేటు' అంటే ఏమిటి?

b) అక్షరాస్యత, నికర హాజరు శాతాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?

**7.** కింది పటాన్ని గమనించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**పీడనం, రుతుపవనాలు**

www.eenadupratibha.net

a) ఏ ఋతుపవనాల వల్ల భారతదేశంలో ఎక్కువ వర్షపాతం సంభవిస్తుంది?

b) హిందూ మహాసముద్రంలో అల్పపీడనం ఏ నెలలో ఏర్పడుతుంది?

**8.** **కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.**




**గంగా, బ్రహ్మపుత్రల సంగమం**

a) భారతదేశానికి ఉత్తరాన ఉన్న పొరుగు దేశాలు ఏవి?

b) గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?

**9.** "భారతదేశం నదులకు పుట్టినిల్లు" అని అంటారు. ఇవి భారత ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో ప్రశంసించండి.

## సెక్షన్ – III

**సూచనలు: 1) కిందివాటిలో నాలుగు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.**

**2) ఈ ప్రశ్నలకు అంతర్గత అవకాశం (Internal Choice) ఉంది.** **4 × 4 = 16**

**10.** హిమాలయాలు భారతదేశ శీతోష్ణస్థితిని తద్వారా భారతదేశ వ్యవసాయాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించండి.

**లేదా**

నీటి సంరక్షణను మెరుగుపరచడానికి హివారే బజారులో వ్యవసాయంలో ఏ పద్ధతులపై నియంత్రణలను విధించారు?

**11.** "వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు. కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా అధిక శాతం మందికి అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలు తప్పించి మరోదారి లేదు."

ప్ర: అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగం మెరుగైందని అనుకుంటున్నారా? మీ అభిప్రాయం తెలపండి.

**లేదా**

"భారతదేశంలో దక్షిణాది ప్రాంతం భూమధ్యరేఖకు దగ్గరగా ఉష్ణమండలంలో ఉంది. ఉత్తర ప్రాంతం కంటే దక్షిణ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. కన్యాకుమారిలోని శీతోష్ణస్థితి ఢిల్లీ శీతోష్ణస్థితి కంటే భిన్నంగా ఉంటుంది.

భారతదేశంలో దక్షిణ ప్రాంతం కంటే ఉత్తరాన వేడిమి తక్కువగా ఉంటుంది. వ్యాఖ్యానించండి.

**12.** భారతదేశంలో స్త్రీల పట్ల వివక్ష దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది అని అనడానికి ఆధారం ఏమిటి?

**లేదా**

ఈ మధ్యకాలంలో చాలా ప్రాంతాల్లో అనేక సందర్భాల్లో నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఎందుకిలా జరుగుతుందని మీరు భావిస్తున్నారు?

www.eenadupratibha.net

**13.** మీకిచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

1. మన దేశ రాజధాని
2. నైరుతీ రుతుపవనాలు మొదట ప్రవేశించే రాష్ట్రం
3. 'ఆదర్శ గ్రామ పథకం' కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతం.
4. తుంగభద్ర నదీ పరివాహ ప్రాంతం

**లేదా**

కింది పేరాగ్రాఫ్‌లో గీసిన (అండర్‌లైన్ చేసిన) వాటిని భారతదేశపటంలో గుర్తించండి.

గంగా, సింధు నదుల వల్ల భారత్‌లో విశాలమైన ఉత్తర మైదానం ఏర్పడింది. దీనికి దక్షిణంగా ఉన్న ద్వీపకల్ప పీఠభూమిని మాళ్వా, దక్కన్ పీఠభూములుగా విభజిస్తారు. దక్కన్ పీఠభూమికి పడమరన పడమటి కనుమలు, తూర్పున తూర్పు కనుమలు, దక్షిణాన నీలగిరి పర్వతాలు ఉన్నాయి. వేసవి విడిది అయిన ఉదక మండలం (ఊటీ) నీలగిరి పర్వతాల్లో ఉంది.

www.eenadupratibha.net

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **PART – B** మొత్తం మార్కులు: 10

## సెక్షన్ – IV

**సూచన: సరైన జవాబును ఎన్నుకుని వాటికి ఎదురుగా ఉన్న బ్రాకెట్‌లో A, B, C, D లలో ఒకదాన్ని రాయండి.**

$$20 \times \frac{1}{2} = 10$$

**14.** తూర్పు కనుమల్లో భాగం కానిది- ( )

A) నల్లమల కొండలు B) కార్డమమ్ కొండలు

C) శేషాచలం కొండలు D) పాలకొండలు

**15.** భారతదేశ శీతోష్ణస్థితికి సంబంధించి కిందివాటిలో సరైన వాక్యాలేవి? ( )

1) దక్షిణ భారతదేశం ఉష్ణమండలంలో ఉంది.

2) భారతదేశ శీతోష్ణస్థితి రుతుపవనాల వల్ల గణనీయంగా ప్రభావితమవుతుంది.

3) పశ్చిమ విక్షోభాలు ఉత్తర భారతదేశంలో వర్షపాతానికి కారణమవుతాయి

A) 1 మాత్రమే సరైంది B) 1, 3 సరైనవి

C) 1, 2 సరైనవి D) అన్నీ సరైనవే

**16.** మేలో కూడా చల్లని వాతావరణం ఉండే ప్రదేశం- ( )

1) సిమ్లా 2) ముంబయి 3) డెహ్రాడూన్ 4) కోల్‌కత

A) 1, 2 B) 3, 4 C) 1, 3 D) 1, 4

**17.** క్రమబద్ధమైన ఉపాధి ఎక్కడ కనిపిస్తుంది? ( )

A) అవ్యవస్థీకృత రంగం B) వ్యవస్థీకృత రంగం

C) ప్రయివేటు రంగం D) అన్నీ

**కింది పట్టికను పరిశీలించి 18–21 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.**

**2013లో భారతదేశం, దాని పొరుగుదేశాలకు సంబంధించిన కొన్ని వివరాలు**

| దేశం | తలసరి ఆదాయం డాలర్లలో | ఆయుఃప్రమాణం సంవత్సరాల్లో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవ అభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| భారతదేశం | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్థాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |

**18.** పై పట్టిక ఆధారంగా ఏ దేశ ఆయుఃప్రమాణం పాకిస్థాన్‌కు సమానంగా ఉంది? ( )

A) భారతదేశం B) శ్రీలంక C) నేపాల్ D) మయన్మార్

www.eenadupratibha.net

**19.** శ్రీలంకతో పోల్చినప్పుడు భారతదేశం ఏ అంశంలో వెనుకబడి ఉంది? ( )

A) ఆయుఃప్రమాణం B) తలసరి ఆదాయం

C) మానవాభివృద్ధి సూచిక D) అన్ని అంశాల్లో

**20.** అతి తక్కువ తలసరి ఆదాయం ఉన్న దేశం - ( )

A) శ్రీలంక B) నేపాల్ C) పాకిస్థాన్ D) భారతదేశం

**21.** మానవాభివృద్ధిలో బంగ్లాదేశ్‌తో సమానంగా ఉన్న దేశం- ( )

A) భారతదేశం B) మయన్మార్ C) పాకిస్థాన్ D) నేపాల్

**22.** కింది ఏ రాష్ట్రాలు తుంగభద్ర నదీజలాలను ఉపయోగించుకుంటున్నాయి? ( )

A) తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ B) కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్

C) కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ D) మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్

**23.** కిందివాటిలో అవ్యవస్థీకృత రంగానికి చెందింది- ( )

A) బ్యాంకులు B) ప్రభుత్వ పాఠశాలలు

C) చిన్న రైతు వ్యవసాయం D) రైల్వేలు

**24.** కింది వాక్యాల్లో సరైనవి ఏవి? ( )

1. పడమర నుంచి తూర్పునకు ప్రవహించే నది – గోదావరి

2. రెండు నదులు కలయిక వల్ల ఏర్పడిన నది – గంగానది

3. హిమాలయాల్లో అన్నిటికంటే దక్షిణానున్న శ్రేణి – శివాలిక్

A) 1, 2 సరైనవి B) 2, 3 సరైనవి C) 1, 3 సరైనవి D) అన్నీ సరైనవే

**25.** కిందివాటిలో సరైంది- ( )

A) కొంకణ్ తీర ప్రాంతం – మహారాష్ట్ర, గోవా

B) కెనరా తీర ప్రాంతం – ఆంధ్రప్రదేశ్

C) మలబార్ తీర ప్రాంతం – కర్ణాటక

D) ఉత్కళ్ తీరం – తమిళనాడు

**26.** అగ్నిపర్వతాల వల్ల ఏర్పడిన దీవులు- ( )

A) లక్షదీప దీవులు, నార్కొండాం B) లక్షదీప దీవులు, బారెన్‌దీవి

C) నార్కొండాం, బారెన్ దీవి D) ఏదీకాదు

**27.** ఏ రంగం ప్రత్యక్షంగా వస్తువులను ఉత్పత్తి చేయదు? ( )

A) ప్రాథమిక B) ద్వితీయ C) తృతీయ D) అవ్యవస్థీకృత

**28.** వ్యవస్థీకృత రంగంలో ఎక్కువ మంది పనిచేయడానికి ఇష్టపడటానికి కారణం ( )

A) ఉద్యోగ భద్రత ఉంటుంది

B) అదనపు పనికి, అదనపు వేతనం చెల్లిస్తారు

C) ప్రభుత్వ నియమ నిబంధనలుంటాయి

D) అన్నీ

**29.** ఉష్ణోగ్రతల్లో అత్యధిక తేడాలుండే నగరం ( )

A) ఢిల్లీ B) ముంబయి C) కోల్‌కత D) చెన్నై

**30.** వసంత రుతువులో వచ్చే తెలుగు నెలలు ( )

A) శ్రావణం – భాద్రపదం B) చైత్రం – వైశాఖం

C) జ్యేష్ఠం – ఆషాఢం D) ఆశ్వయుజం – కార్తీకం

**31.** పశ్చిమంగా ప్రవహించి, అరేబియా సముద్రంలో కలిసే నదులు ( )

A) నర్మదా, గోదావరి B) కృష్ణా, నర్మదా

C) గోదావరి, తపతి D) నర్మదా, తపతి

**32.** భూగర్భజలాలు పునరుద్ధరించే అవకాశం లేకపోవడానికి కారణం ( )

A) చెట్లు నరకడం B) పరిశ్రమలు స్థాపించడం

C) వ్యవసాయం చేయడం D) ఏదీకాదు

**33.** అవపాతం + ఉపరితల ప్రవాహం + భూగర్భ ప్రవాహం = ( )

A) భూమిపై నీరు B) మొత్తం వర్షపాతం

C) అంతర్గత ప్రవాహాలు D) బాహ్య ప్రవాహాలు

www.eenadupratibha.net

# జవాబులు

## పార్టు - A

### సెక్షన్ – I

**1. ప్రచ్ఛన్న నిరుద్యోగాన్ని ఎలా నివారించవచ్చు?**

జ: ప్రచ్ఛన్న నిరుద్యోగాన్ని నివారించాలంటే కింది అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

★ వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు పెంచాలి.

★ పరిశ్రమలు నెలకొల్పాలి.

**2. గోదావరి ఒక ద్వీపకల్ప నది. ఇది పడమర నుంచి తూర్పునకు ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఇలాంటి ద్వీపకల్ప నదుల లక్షణాలు రాయండి.**

జ: **ద్వీపకల్ప నదుల లక్షణాలు**

★ నర్మదా, తపతి నదులు కాకుండా ద్వీపకల్ప నదులన్నీ పడమర నుంచి తూర్పు వైపునకు ప్రవహిస్తాయి.

★ వీటిలో సంవత్సరమంతా నీరు ఉండదు.

**3. హిమాచల్‌ప్రదేశ్‌లో మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా మెరుగైన అక్షరాస్యతను సాధించడానికి రెండు సలహాలివ్వండి.**

జ: ★ రాష్ట్ర ప్రభుత్వం విద్యపై సగటున ప్రతి విద్యార్థిపై పెట్టే ఖర్చును పెంచాలి.

★ ప్రాథశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించి, విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగేలా కార్యక్రమాలు చేపట్టాలి.

**4. సేవారంగం ఇతర రంగాల కంటే భిన్నమైంది అంటారు. ఎందుకిలా అంటారో రెండు అంశాలు రాయండి.**

జ: ★ ప్రథమ, ద్వితీయ రంగాల కంటే తృతీయ రంగం (సేవారంగం) అతి పెద్ద రంగంగా అభివృద్ధి చెందుతోంది.

★ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ, పరిశ్రమల రంగాలు పుష్టినిస్తే, సేవారంగం దాన్ని ఆధునికీకరిస్తుంది.

### సెక్షన్ – II

**5. భూమి వేడెక్కడానికి మానవుడు ఏవిధంగా కారకుడు అవుతున్నాడో తెలపండి.**

జ: ★ భూమిపై మనిషి చేస్తున్న తప్పిదాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రోజురోజుకీ భూమి వేడెక్కిపోతుంది.

★ ప్రజలు మండించే ఇంధనాలను ఎక్కువగా వాడుతున్నారు.

★ గృహ నిర్మాణాలు, పరిశ్రమల ఏర్పాటు పేరుతో అడవులను విచక్షణారహితంగా నరికివేస్తున్నారు.

★ ఫ్రిజ్‌లు, ఏ.సి.ల వాడకం బాగా పెరిగింది.

★ ప్లాస్టిక్, రసాయనిక ఎరువుల వినియోగం కూడా భూమి వేడెక్కడానికి కారణమవుతుంది.

పై అంశాలన్నిటిలో ప్రజల పాత్ర ఉంది కాబట్టి భూమి వేడెక్కడానికి మానవుడు కారకుడని చెప్పవచ్చు.

**6.** కింది పట్టికను పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

కొన్ని రాష్ట్రాలకు సంబంధించి కొన్ని తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాలు వెయ్యికి (2006) | అక్షరాస్యత శాతం (2011) | నికర హాజరు శాతం (2006) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్‌ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

a) 'శిశుమరణాల రేటు' అంటే ఏమిటి?

జ: సజీవంగా పుట్టిన ప్రతి వెయ్యి మంది పిల్లల్లో సంవత్సరం పూర్తి అయ్యేసరికి ఎంతమంది చనిపోతున్నారో తెలియజేసే సంఖ్యను శిశు మరణాలరేటు అంటారు.

b) అక్షరాస్యత, నికర హాజరు శాతాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?

జ: అక్షరాస్యత, నికర హాజరు శాతాలు ఎక్కువగా ఉన్న రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్.

7. కింది పటాన్ని గమనించి ప్రశ్నలకు సమాధానాలు రాయండి.




**పీడనం, రుతుపవనాలు**

a) ఏ రుతుపవనాల వల్ల భారతదేశంలో ఎక్కువ వర్షపాతం సంభవిస్తుంది?

జ: నైరుతీ రుతుపవనాల వల్ల భారతదేశంలో ఎక్కువ వర్షపాతం సంభవిస్తుంది.

b) హిందూ మహాసముద్రంలో అల్పపీడనం ఏ నెలలో ఏర్పడుతుంది?

జ: హిందూ మహాసముద్రంలో అల్పపీడనం జనవరిలో ఏర్పడుతుంది.

8. కింది పటాన్ని పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.




**గంగా, బ్రహ్మపుత్రల సంగమం**

a) భారతదేశానికి ఉత్తరాన ఉన్న పొరుగు దేశాలు ఏవి?

జ: నేపాల్, భూటాన్, చైనా భారతదేశానికి ఉత్తరాన ఉన్న పొరుగు దేశాలు.

b) గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది.

జ: ఉత్తరాఖండ్, ఉత్తర్ ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బంగా రాష్ట్రాల ద్వారా గంగానది ప్రవహిస్తుంది.

**9.** **"భారతదేశం నదులకు పుట్టినిల్లు" అని అంటారు. ఇవి భారత ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతున్నాయో ప్రశంసించండి.**

జ: ★ నాగరికతలన్నీ నదీ పరివాహక ప్రాంతాల్లోనే బయల్పడ్డాయి. పురాతన కాలం నుంచి నదులు మానవుడికి ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నాయి.

★ తాగు, సాగునీటిని నదులు అందిస్తున్నాయి

★ పరిశ్రమలకు ఉపయోగపడుతున్నాయి.

★ వీటి ద్వారా జలవిద్యుచ్ఛక్తి లభిస్తుంది

★ నదుల్లో దొరికే మత్స్య సంపద ఆహారంగా ఉపయోగపడటమే కాకుండా ఎంతోమందికి జీవనోపాధిని కలగజేస్తుంది

★ రవాణా మార్గంగా ఉపయోగపడుతున్నాయి.

★ సుందర ప్రదేశాలుగా ఏర్పడుతున్నాయి

## సెక్షన్ – III

**10.** **హిమాలయాలు భారతదేశ శీతోష్ణస్థితిని తద్వారా భారతదేశ వ్యవసాయాన్ని ఏవిధంగా ప్రభావితం చేస్తున్నాయో వివరించండి.**

జ: హిమాలయ పర్వతాలు భారతదేశానికి ఉత్తరాన ఒక చాపం మాదిరిగా పడమర నుంచి తూర్పునకు 2400 కిలోమీటర్ల పొడవున విస్తరించి ఉన్నాయి. హిమాలయాలు మానవ జీవితానికి ఎన్నో విధాలుగా ఉపయోగపడుతున్నాయి.

★ శీతోష్ణస్థితి దృష్ట్యా చూస్తే, మధ్య ఆసియా నుంచి వీచే అతిశీతల పవనాలను భారతదేశంలోకి ప్రవేశించకుండా హిమాలయాలు అడ్డుకుంటున్నాయి. ఇవే లేనట్లయితే తీవ్ర చలిగాలుల వల్ల భారతీయులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారు.

★ వేసవిలో కురిసే వర్షాలకు, పశ్చిమ కనుమలు దాటిన తర్వాత ఉన్న రుతుపవన తరహా శీతోష్ణస్థితికి హిమాలయాలే కారణం.

★ ఈ పర్వతాలు లేకపోతే ఉత్తర ప్రాంతం పొడిగా, ఉష్ణమండల ఎడారిగా మారి ఉండేది.

★ హిమాలయాల్లోని హిమనీనదాల నుంచి ప్రవహించే జీవనదులు ఏర్పడి ఉండేవి కావు.

★ వ్యవసాయపరంగా చూస్తే, హిమాలయాల వల్ల ఏర్పడిన జీవనదులు సంవత్సరం పొడవునా నీళ్లతో ఉండి అన్ని పంట కాలాల్లో నీటిని సమృద్ధిగా అందిస్తున్నాయి.

★ ఈ నదులు కొండల నుంచి కిందికి తెచ్చే ఒండ్రుమట్టి వల్ల మైదాన ప్రాంతాలు చాలా సారవంతంగా మారాయి.

★ విలువైన అటవీ సంపద లభిస్తుంది.

★ అక్కడ దొరికే వివిధ రకాల మూలికల ద్వారా ఔషధ పరిశ్రమ అభివృద్ధి చెందుతుంది.

ఈ విధంగా హిమాలయాలు భారతదేశ శీతోష్ణస్థితిని, వ్యవసాయాన్ని ప్రభావితం చేస్తున్నాయి.

**లేదా**

**నీటి సంరక్షణను మెరుగుపరచడానికి హివారే బజారులో వ్యవసాయంలో ఏ పద్ధతులపై నియంత్రణలను విధించారు?**

జ: మహారాష్ట్ర ప్రభుత్వం **ఆదర్శగ్రామ పథకం** కింద ఎన్నిక చేసిన **హివారే బజారు** అహ్మద్‌నగర్ జిల్లాలో ఉంది. ఈ గ్రామ ప్రజలు నీటి సంరక్షణను మెరుగుపరచడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు.

★ హివారే బజారులోని ఉమ్మడి భూములు, వ్యక్తిగత పచ్చిక భూముల్లో నేల, నీటి సంరక్షణ పనులను అమలు చేశారు.

★ కొండవాలుల్లో వరస సమతల కందకాలు తవ్వి నేలకోతకు గురికాకుండా చేశారు.

★ ఈ కందకాలు వాన నీటిని నిల్వ చేస్తాయి. ఫలితంగా పచ్చగడ్డి బాగా పెరుగుతుంది.

★ నీటిని నిల్వచేసే అనేక నిర్మాణాలను ఊరిలో అమలు చేశారు.

**విధించిన నియంత్రణలు:**

★ సాగునీటికి బోరుబావులు తవ్వకూడదు. (మంచినీళ్లకు తవ్వవచ్చు.)

★ నీటిని అధికంగా తీసుకునే చెరకు లాంటి పంటలు పండించకూడదు.

★ సాగునీటిని మామూలు బావుల నుంచే తీసుకోవాలి.

★ వర్షపాతం బాగుంటే చలికాలంలో మొత్తం విస్తీర్ణం సాగు చెయ్యవచ్చు. వర్షపాతం తక్కువ ఉంటే చలికాలంలో సాగువిస్తీర్ణం తగ్గించాలి.

★ చెట్లను నరకడం నిషేధం.

★ పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం

**11.** **"వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలను అందరూ కోరుకుంటారు. కానీ ఈ రంగంలోని ఉపాధి అవకాశాలు చాలా నిదానంగా పెరుగుతున్నాయి. ఫలితంగా అధిక శాతం మందికి అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగాలు తప్పించి మరోదారి లేదు."**

**ప్ర: అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగం మెరుగైందని అనుకుంటున్నారా? మీ అభిప్రాయం తెలపండి.**

జ: అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగం మెరుగైంది అని నేను అనుకుంటున్నాను.

**ఎందుకంటే...**

★ వ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలు ప్రభుత్వం వద్ద నమోదు చేసుకుని ఉంటాయి. కాబట్టి కర్మాగారాల చట్టం, కనీస వేతన చట్టం, దుకాణాలు, సంస్థల చట్టం లాంటి వాటిల్లో ఉన్న ప్రభుత్వ నియమ నిబంధనలను ఇవి అనుసరిస్తాయి. అవ్యవస్థీకృత రంగంలోని ఉద్యోగాలు సాధారణంగా ప్రభుత్వ నియంత్రణలో ఉండవు.

★ వ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఉద్యోగ భద్రత ఉంటుంది. అవ్యవస్థీకృత రంగంలో ఉద్యోగులకు జీతం తక్కువ, భద్రత కూడా ఉండదు.

★ నిర్ధారిత గంటల పని, అంతకంటే ఎక్కువ పనిచేస్తే, అదనపు వేతనం, జీతంతో కూడిన సెలవు, భవిష్యనిధి లాంటి ప్రయోజనాలు వ్యవస్థీకృత రంగంలో ఉండగా, అవ్యవస్థీకృత రంగంలో ఇవేమీ ఉండవు.

★ తరచు దోపిడీకి గురవుతూ, న్యాయమైన వేతనం పొందలేక అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులు సతమతమవుతూ ఉంటారు.

★ ఇన్ని మెరుగైన అవకాశాలు వ్యవస్థీకృత రంగంలో ఉన్నాయి. కాబట్టి అవ్యవస్థీకృత రంగం కంటే వ్యవస్థీకృత రంగమే మేలని నేను భావిస్తున్నాను.

**లేదా**

**"భారతదేశంలో దక్షిణాది ప్రాంతం భూమధ్యరేఖకు దగ్గరగా ఉష్ణమండలంలో ఉంది. ఉత్తర ప్రాంతం కంటే దక్షిణ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయి. కన్యాకుమారిలోని శీతోష్ణస్థితి దిల్లీ శీతోష్ణస్థితి కంటే భిన్నంగా ఉంటుంది.**

**భారతదేశంలో దక్షిణ ప్రాంతం కంటే ఉత్తరాన వేడిమి తక్కువగా ఉంటుంది. వ్యాఖ్యానించండి.**

జ: శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాల్లో **అక్షాంశాలు** ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. అక్షాంశాన్ని బట్టి ఉష్ణోగ్రతా తీవ్రత ఆధారపడి ఉంటుంది. భూమధ్య రేఖ నుంచి దూరం పెరుగుతున్నకొద్దీ వార్షిక సగటు ఉష్ణోగ్రతలు తగ్గుతూ ఉంటాయి.

భూమి ఉపరితలంపైన ఉష్ణోగ్రత ఆ ప్రాంతంలో సూర్యకిరణాల నుంచి వచ్చే వేడిమి (సూర్యపుటం) మీద ఆధారపడి ఉంటుంది. భూమధ్య రేఖకు దూరంగా ఉన్న అక్షాంశాల వద్ద కంటే, దగ్గరగా ఉన్న అక్షాంశాల వద్ద వేడి తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

భారతదేశం సుమారుగా $8^\circ - 37^\circ$ ఉత్తర అక్షాంశాల మధ్య ఉంది. భూమధ్య రేఖ నుంచి దూరం వెళ్లేకొద్దీ వేడిమి తగ్గుతుంది. కాబట్టి భారతదేశంలో $8^\circ$ అక్షాంశం దగ్గర ఉన్న ప్రాంతాల వద్ద కంటే $37^\circ$ అక్షాంశం దగ్గర ఉన్న ప్రాంతాల వద్ద వేడి తక్కువగా ఉంటుంది. అందుకే భారతదేశంలో దక్షిణ ప్రాంతం కంటే ఉత్తరాన వేడిమి తక్కువగా ఉంటుంది.

**12.** **భారతదేశంలో స్త్రీల పట్ల వివక్ష దశాబ్దాలుగా కొనసాగుతూనే ఉంది అని అనడానికి ఆధారం ఏమిటి?**

జ: ఈనాటికి భారతదేశంలోని స్త్రీలు వివక్షకు గురవుతూనే ఉన్నారని కచ్చితంగా చెప్పవచ్చు.

★ జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో ప్రతి వందమంది మగ పిల్లలకు 103 మంది ఆడపిల్లలు పుడుతున్నారు. కానీ మగ పిల్లల కంటే ఎక్కువమంది ఆడపిల్లలు చనిపోతున్నారు. 0 – 5 వయసున్న పిల్లల్లో మగపిల్లల సంఖ్య కంటే ఆడపిల్లల సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది.



www.eenadupratibha.net

★ మగపిల్లవాడే కావాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

★ పుత్రుడు పుట్టాలనే కోరికతో, తల్లిదండ్రులు ముందుగానే లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి గర్భంలో ఉన్నది ఏ శిశువో తెలుసుకుని ఆడపిల్ల అయితే భ్రూణహత్యకు పాల్పడుతున్నారు.

★ అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తున్నాయి.

★ వరకట్న వేధింపులకు కొందరు ఆడపిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు.

★ మగపిల్లలకు ఇస్తున్న ప్రాధాన్యం ఆడపిల్లలకు ఇవ్వడంలేదు.

★ వైద్యం విషయంలోనూ, స్త్రీ, పురుష వివక్ష స్త్రీల మరణానికి దారితీస్తుంది.

★ మగపిల్లలకు ఇచ్చే సంరక్షణ, అందించే విద్యాశ్రద్ధలతో పోలిస్తే ఆడపిల్లల ఆరోగ్యం, విద్య జబ్బుల గురించి పట్టించుకోవడం లేదు.

★ నిర్భయ చట్టం వచ్చినా మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు, వేధింపులు తగ్గలేదు.

ఈ ఆధారాల కారణంగా ఆడపిల్లలపై వివక్ష కొనసాగుతుందనే చెప్పవచ్చు.

**లేదా**

**ఈ మధ్యకాలంలో చాలా ప్రాంతాల్లో అనేక సందర్భాల్లో నీటిని కొనుగోలు చేస్తున్నారు. ఎందుకిలా జరుగుతుందని మీరు భావిస్తున్నారు?**

అర్థశాస్త్రంలో నీటిని **ఉచిత వనరు**గా చెప్పేవారు. ఆ పరిస్థితి ఇప్పుడు లేదు. నీటిని **ఆర్థిక వస్తువు**గా చెప్పుకోవాల్సిందే. హిట్లర్ పోలెండ్‌పై దురాక్రమణ చేయడం వల్ల రెండో ప్రపంచ యుద్ధం సంభవించింది కానీ నీళ్ల కోసం ప్రపంచంలోని దేశాల మధ్య మూడో ప్రపంచ యుద్ధం వస్తుందనే భయం నిపుణుల్లో లేకపోలేదు.

★ ప్రపంచంలో పెరుగుతున్న జనాభాకు సరిపడే శుభ్రమైన నీరు లేదు.

★ భారతదేశంలోనూ ఇదే పరిస్థితి ఉంది.

★ మనకు లభిస్తున్న నీటిలో స్వచ్ఛమైంది, మానవుడికి అవసరమైంది 1 శాతం మాత్రమే ఉంది.

★ మానవ తప్పిదాల వల్ల నీరు కలుషితమవుతుంది.

★ ప్రపంచంలో కలుషిత నీటి వల్ల ఏటా 50 లక్షల మంది చనిపోతున్నారని అంచనా.

★ వర్షాభావం, ప్లాస్టిక్ వాడకం వల్ల భూగర్భజలాలు అడుగంటుతున్నాయి.

★ ఇలా నీటి కొరత, నీరు కలుషితమవడం, ప్రైవేటు కంపెనీల అందించే నీళ్లు, సులభతరంగా రవాణా చేయడం, సౌలభ్యం ఉన్న కారణంగా ప్రజల నీటిని కొనుగోలు చేస్తున్నారు.

www.eenadupratibha.net

**13.** మీకిచ్చిన భారతదేశ పటంలో కిందివాటిని గుర్తించండి.

1. మన దేశ రాజధాని
2. నైరుతీ రుతుపవనాలు మొదట ప్రవేశించే రాష్ట్రం
3. 'ఆదర్శ గ్రామ పథకం' కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎంపికచేసిన ప్రాంతం
4. తుంగభద్ర నదీపరివాహక ప్రాంతం

జ:




1. మన దేశ రాజధాని – న్యూఢిల్లీ
2. నైరుతీ రుతుపవనాలు మొదట ప్రవేశించే రాష్ట్రం – కేరళ
3. 'ఆదర్శ గ్రామ పథకం' కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎంపికచేసిన ప్రాంతం – హివారే బజారు
4. తుంగభద్ర నదీపరివాహక ప్రాంతం – తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతం

లేదా

కింది పేరాగ్రాఫ్‌లో గీసిన (అండర్‌లైన్ చేసిన) వాటిని భారతదేశపటంలో గుర్తించండి.

గంగా, సింధు నదుల వల్ల భారత్‌లో విశాలమైన ఉత్తర మైదానం ఏర్పడింది. దీనికి దక్షిణంగా ఉన్న ద్వీపకల్ప పీఠభూమిని మాళ్వా, దక్కన్ పీఠభూములుగా విభజిస్తారు. దక్కన్ పీఠభూమికి పడమరన పడమటి కనుమలు, తూర్పున తూర్పు కనుమలు, దక్షిణాన నీలగిరి పర్వతాలు ఉన్నాయి. వేసవి విడిది అయిన ఉదక మండలం (ఊటీ) నీలగిరి పర్వతాల్లో ఉంది.

జ:




## పార్టు – B

జవాబులు

14-B; 15-D; 16-C; 17-B; 18-D; 19-D; 20-B; 21-C; 22-C; 23-C; 24-D; 25-A; 26-C; 27-C; 28-D; 29-A; 30-B; 31-D; 32-A; 33-C.

రచయిత: బొమ్మిడి నారాయణరావు

www.eenadupratibha.net